క్లుప్తంగా

సీనియర్ సిటిజన్లకు గుర్తింపుకార్డుల అందజేత



గుర్తింపు కార్డులతో సీనియర్ సిటిజన్లు

దహెగాం: మండలంలోని కుంచవెల్లి గ్రామంలోని సీనియర్ సిటిజన్లకు బుధవారం గుర్తింపు కార్డులు అందజేశారు. సీనియర్ సిటిజన్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు పూర్ణచందర్‌రావుల ఆధ్వర్యంలో గుర్తింపుకార్డులు పంపిణీ చేశారు. సీనియర్ సిటిజన్ల హక్కుల సాధన కోసం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల అధ్యక్షుడు అంకూష్, సంపత్, రౌతు రాజన్న, బండి రామక్క, రాధమ్మ, సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని రాజీవ్‌గాంధీ చౌక్‌లో బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ పదో తరగతి ప్రశ్నపత్రాలను పథకం ప్రకారమే లీకులు చేసి వాట్సాప్ గ్రూపులలో పెట్టడం వెనుక బండి సంజయ్ హస్తం ఉందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సమీక్ష సమావేశం

కౌటాల: మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో కౌటాల, చింతలమానెపల్లి మండలాల్లోని ప్రధానోపాధ్యాయులకు గురువారం సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంఈవో సోమయ్య బుధవారం తెలిపారు. ఆయా మండలాల్లోని మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎంపికైన పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై డీఈవో అశోక్ అధ్యక్షతన సమీక్ష సమావేశం ఉంటుందన్నారు.

నీటి సౌకర్యం కల్పించండి



మాట్లాడుతున్న మండల అధికారులు

కెరమెరి: మొక్కల పరిరక్షణకు నీటి సౌకర్యం కల్పించాలని జోడేఘాట్ వాసులు అధికారులను కోరారు. బుధవారం ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విశ్వేశ్వరరావు, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య జోడేఘాట్‌ను సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. వేసవిలో పల్లె ప్రకృతివనం, నర్సరీ, పార్కుల్లో ఉన్న మొక్కలు చనిపోయే ప్రమాదం ఉందని, వాటి సంరక్షణకు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న వాగు నుంచి నీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరారు. నీటి సమస్య పరిష్కారానికి గ్రామానికి సమీపంలోనే బావి తవ్విస్తామని అధికారులు పేర్కొన్నారను. పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ తదితరులు ఉన్నారు.

సాక్షి సినిమాలు

ఆసిఫాబాద్

కుమురంభీం : దసరా

కాగజ్‌నగర్

వెంకటరమణ : బలగం

- ఆసిఫాబాద్‌అర్బన్

కూరగాయల ధరలు

కూరగాయలు	ధర(కిలో)
టమాటా	రూ.20
సిమ్లామిర్చి	80
దోసకాయ	60
చామగడ్డ	80
వంకాయ	60
బీరకాయ	60
కాకరకాయ	60
బెండకాయ	60
అలసంద	40
దొండకాయ	60
పచ్చిమిర్చి	50
పాలకూర	40
సోరకాయ	60
చిక్కుడు కాయ	30
గోబి(పూల్)	40
క్యాబేజ	40

-ఆసిఫాబాద్‌అర్బన్

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

కాగజ్‌నగర్‌టౌన్: జనం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం సేవలు వెలకట్టలేనివని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. బుధవారం పట్టణంలోని విజయ్‌బస్తీలో జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, బీజేపీ తాలుకా నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, టీడీపీ నేత గుల్లపల్లి ఆనంద్, ఎంఐఎం నేత అబ్దుల్ ముబీన్, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నేతలు, దళిత సంఘం నాయకులు, కాంగ్రెస్ నేత దాసరి వెంకటేష్, వైద్యులు ఆయా కార్యక్రమాల్లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించారు.

తిర్యాణి: మాజీ ఉపప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. శంకర్, అశోక్, రవీందర్, ఎల్లయ్య, లింగమూర్తి తదితరులు ఉన్నారు.

కాగజ్‌నగర్‌రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి జెడ్పీ వైస్‌చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఎంపీపీ చీపురుశెట్టి శంకర్ నివాళులు అర్పించారు. ఎంపీడీవో గౌరీశంకర్, పీఏసీఎస్ చైర్మన్ ఉమామహేశ్వర్‌రావు, డైరెక్టర్ ధర్నిరాములు, మాజీ జెడ్పీటీసీ మౌల్కార్ లక్ష్మణ్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్, నాయకులు నాగేందర్, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



రెబ్బెన: జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జెడ్పీటీసీ సంతోష్

కౌటాలలో..

కౌటాల: దళితుల ఆశాజీవి బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు పిట్టల సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తలోడి చౌరస్తాలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద జయంతి నిర్వహించారు. సీఐ సాధిక్ పాషా, సర్పంచ్ వొజ్జల మౌనిష్, ఉపసర్పంచ్ తిరుపతి, నాయకులు రాజేందర్‌గౌడ్, శంకర్, రవీందర్ గౌడ్, రాజేశ్, భాస్కర్, దేవయ్య, గోపాల్, సంతోష్, సత్తయ్య, శ్రీనివాస్, గోవింద్‌రావ్, రాజు, బానయ్య, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూర్‌లో..

బెజ్జూర్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఉప సర్పంచ్ అడ్డూరి రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు జావిద్, తూకారాం, శంకర్, వెంకటేష్, పోశం, సామల వెంకటేష్, శ్రీనివాస్, భీమన్న, సిబ్బంది పాల్గొన్నారు.

దహెగాంలో..

దహెగాం: మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ నాందేవ్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సిర్పూర్(టి)లో..

సిర్పూర్(టి): మండల కేంద్రంలోని తహసీల్దార్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. తహసీల్దార్ రియాజ్ అలీ, ఈవో కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలో..

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లాకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రామ్మోహన్‌రావ్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌అర్బన్: నివాళులర్పిస్తున్న తహసీల్దార్

కెరమెరిలో..

కెరమెరి: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో, ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆర్ఐ వివేక్, సీసీవో రాజు, వీఆర్ఏ కైలాస్ ఎంఆర్పీఎస్ నాయకులు వినేశ్, గోగర్ల రాజయ్య, స్వామి, వెంకటేశ్, శ్రీనివాస్, సంతోశ్, ఇతర నాయకులు గిడ్డప్ప, అర్జున్, వనగయ్య, రవి, తదితరులు ఉన్నారు.

రెబ్బెనలో..

రెబ్బెన: మండల కేంద్రంలో బుధవారం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, ఉప సర్పంచ్ మడ్డి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బొమ్మినేని శ్రీధర్, రాపర్తి అశోక్, నర్సింగ రావు, శంకర్, వినోద్‌జైస్వాల్, సంఘం విలాస్, మహిళా విభాగం నాయకురాలు కుందారపు శంకరమ్మ పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌అర్బన్: నివాళులర్పిస్తున్న ఎస్పీ సురేశ్ కుమార్



తిర్యాణి: నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



దహెగాం: పూలమాలలు వేస్తున్న రెవెన్యూ సిబ్బంది



కాగజ్‌నగర్‌టౌన్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోనప్ప



కౌటాల: నివాళులర్పిస్తున్న నాయకులు



కెరమెరి: తహసీల్దార్ కార్యాలయంలో..



బెజ్జూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



సిర్పూర్(టి): నివాళులర్పిస్తున్న తహసీల్దార్



కాగజ్‌నగర్‌రూరల్: నివాళులర్పిస్తున్న కృష్ణారావు

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి తరలిరావాలి

రెబ్బెన: మండలకేంద్రంలోని కేకే గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మండలంలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు అన్నారు. బుధవారం కేకే గార్డెన్స్‌లో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో ఆత్మీయ సమ్మేళనం సన్నాహక ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపులో కార్యకర్తలే కీలకమని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గాదెవేణి మల్లేష్, జెడ్పీటీసీ సంతోష్, ఎంపీపీ సౌందర్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ విఠల్, ఎమ్మెల్యే సక్కు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.56,200 చెక్కును బాధితుడు మండలంలోని తుంగెడ గ్రామానికి చెందిన వెంకటేశంకు బుధవారం ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు అందజేశారు.

బండి సంజయ్ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో

రెబ్బెన: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను పోలీసులు అరెస్టు చేయటాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై నాయకులు రాస్తారోకో నిర్వహించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడూ నిలదీయటాన్ని జీర్ణించుకోలేని ప్రభుత్వం సంజయ్‌ను అక్రమంగా అరెస్టు చేసిందన్నారు. పార్లమెంట్ కోకన్వీనర్ కిరణ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు చక్రపాణి, జిల్లా కార్యదర్శి బాలకృష్ణ, నాయకులు రాంబాబు, తిరుపతి, ఓదెలు, నవీన్‌గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బండి అరెస్టు అప్రజాస్వామికం

కెరమెరి: బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ వెంకట్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు శ్రీశైలం, వేణు, చందూనాయక్, శ్రీకాంత్, రాథోడ్ సాగర్ ఉన్నారు.



రెబ్బెనలో రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ నాయకుల అరెస్టు

బెజ్జూర్: బీజేపీ మండల నాయకులను పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ ఆదేశాల మేరకు ధర్నా నిర్వహించేందుకు ప్రయత్నించిన మండల అధ్యక్షుడు దిగంబర్‌తో పాటు నాయకులు శ్రీనివాస్, శంకర్ తదితరులను అరెస్టు చేశారు. అనంతరం వారిని ఎస్సై వెంకటేష్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

రెబ్బెన: మండలంలోని గోలేటి టౌన్‌షిప్‌లో బుధవారం రాత్రి హన్‌మాన్ భక్తులు, హిందూ ఉత్సవ సమితి సభ్యులు హనుమాన్ శోభాయాత్రను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కోదండ రామాలయం నుంచి శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి సభ్యులు అంజనేయులుగౌడ్, విశ్వేశ్వర్, ప్రకాష్‌రావు, బోగే ఉపేందర్, హన్‌మాన్ మాలధారణ స్వాములు రంజిత్, తిరుపతి, గోలెం విలాస్ పాల్గొన్నారు.

నేడు కాగజ్‌నగర్‌లో..

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలో గురువారం బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు నిర్వహణ కమిటీ పదాధికారులు తెలిపారు. 6న ఉదయం 9 గంటలకు స్థానిక హనుమాన్ మందిరం నుంచి శోభాయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఉదయం 8 గంటలకు ముందుగా హనుమాన్ హోమం, గోమాత పూజ, ఉత్సవ విగ్రహాల పూజా కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కౌటాల: హనుమాన్ సేవదళ్ ఆధ్వర్యంలో మండలంలోని ముత్తంపేట గ్రామంలో గురువారం శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర నిర్వహించనున్నట్లు సేవదళ్ సభ్యులు బుధవారం తెలిపారు.

ప్రమాదాల నివారణకు చర్యలు



నామానగర్ వద్ద ఏర్పాటు చేసిన డ్రమ్ములు

కాగజ్‌నగర్‌రూరల్: ప్రమాదాలను నివారించేందుకు ఈజ్‌గాం పోలీసులు చర్యలు చేపట్టారు. ఈజ్‌గాం ఎస్సై జగదీశ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని నామానగర్ మూలమలుపు వద్ద ప్రమాద నివారణ చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా వాహనాల స్పీడ్‌ను తగ్గించేందుకు డ్రమ్ములు ఏర్పాటు చేశారు.

యువత క్రీడాస్ఫూర్తి చాటాలి



బహుమతులు ప్రదానం చేస్తున్న సకారాం

బెజ్జూర్: యువత క్రీడా స్ఫూర్తిని చాటుతూ రాణించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిడాం సకారాం అన్నారు. గత కొన్ని రోజులుగా మండలంలోని అంబకట్ట గ్రామంలో కోనేరు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోనేరు యువసేన క్రికెట్ టోర్నమెంట్ పోటీలు బుధవారం ముగిశాయి. ప్రథమ బహుమతి సాధించిన బెజ్జూర్ జట్టుకు రూ.20వేల నగదు, ద్వితీయ బహుమతి సాధించిన అంబకట్ట జట్టుకు రూ.10వేల నగదు, షీల్డ్‌లు అందజేశారు. సర్పంచ్ తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు జావిద్, బిక్షమయ్య పాల్గొన్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ఎదులాపురం: పదో తరగతి ప్రశ్నపత్రం లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పూసం సచిన్, ఆత్రం తనుష్‌లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

సిర్పూర్(టి): వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సిర్పూర్(టి) ప్రజలతో పాటు ప్రతిరోజు ప్రయాణాలు సాగించే ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ ప్రాంతంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్సై రమేశ్, వైస్ ఎంపీపీ ఈర్త సత్యనారాయణ, మండల కోఆప్షన్ సభ్యుడు కిజర్‌హుస్సేన్, ఉపసర్పంచ్ తోట మహేశ్, నాయకులు ఇఫాత్‌హుస్సేన్, నాని పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ మండలంలో..

కాగజ్‌నగర్‌రూరల్: పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వంజీరి చెక్‌పోస్టు సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కాగజ్‌నగర్‌రూరల్ సీఐ నాగరాజు, ఎంపీడీవో గౌరీశంకర్, రూరల్ ఎస్సై సోనియా, సర్పంచ్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

బెజ్జూర్: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని ఎస్సై వెంకటేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం వేసవిని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై మోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ కరుణాకర్

కౌటాలలో..

కౌటాల: ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సీఐ సాధిక్ పాషా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం ఎదుట పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్‌కుమార్, నాయకులు గులాబ్‌రావ్, ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఎస్సై ప్రవీణ్‌కుమార్



మాట్లాడుతున్న ఎస్సై విజయ్‌కుమార్

పెంచికలపేట్: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విజయ్‌కుమార్ అన్నారు. పెంచికలపేట్‌లో బుధవారం గ్రామస్తులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు, ఆదార్, ఓటీపీ వివరాలను అపరిచిత వ్యక్తులకు చెప్పవద్దన్నారు. ఆన్‌లైన్‌లో గొలుసు కట్టు పెట్టుబడులు పెట్టి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఆయన వెంట ఏఎస్సై గంగరాం తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

కౌటాల: గ్రామీణ యువత సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామంలో యువతకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో అక్రమ దందాలకు పాల్పడేవారి వివరాలను పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

వైఎస్సార్ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించాలి

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించాలని కాలనీవాసులు బుధవారం ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వర్షాకాలంలో సమస్య మరింత ఎక్కువగా ఉంటుందన్నారు. ఇప్పటికైనా కాలనీకి సీసీరోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. కాలనీవాసులు అజార్ హుస్సేన్, లింగయ్య, శ్రీనివాస్, మారుతి, షబ్బీర్, తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు